# జీవశాస్త్రం బోధన ఉద్దేశాలు-విలువలు

మన కళ్ల ముందు కనపడుతూ చేసే ప్రతి పనికి దిశా నిర్దేశం చేస్తూ గమ్యం చేరడానికి ఉపయోగపడేదే ఉద్దేశం. జాన్‌డ్యూయి ప్రకారం ఉద్దేశం మన జయాపజయాన్ని మాపనం చేసే సాధనం. ఉద్దేశం విస్తృత అర్థాన్ని కల్గి ఉంటుంది. విశాలమైంది, సుదూరమైంది. ఇది సాధించడానికి ఎక్కువ కాలం పడుతుంది. ఇది అస్పష్టమైంది. సాధించామా లేదా తెలుసు కోవటం కష్టం.

**ఉదాహరణలు:**

- శాస్త్రజ్ఞానాన్ని పెంపొందించడం
- జీవశాస్త్ర ప్రాథమిక జ్ఞానాన్ని అందించడం
- పరిసరాల గురించిన అవగాహన కల్పించడం
- శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం
- సాంకేతిక అభివృద్ధిని సాధించడం
- విద్యార్థి సంపూర్ణ మూర్తిమత్వాన్ని పెంపొందించడం
- మంచి పౌరునిగా తీర్చిదిద్దడం
- ఉపాధ్యాయుడు ఎప్పుడూ నిర్దిష్ట కాలంలో సాధించే లక్ష్యాలను ఏర్పర్చుకుంటాడు
- ఉద్దేశాలను రాజకీయవేత్తలు, విద్యావేత్తలు నిర్దేశిస్తారు.
- ప్రతి ఉద్దేశానికి అనేక లక్ష్యాలు ఉంటాయి.

**విలువలు:**

- విలువ మంచి చెడులకు సంబంధించింది.
- విలువ యోగ్యతను తెలియజేస్తుంది.
- వ్యక్తి వికాసం, సామాజిక లేదా జాతీయ ప్రగతికి దోహదపడేదిగా ఉండాలి. అప్పుడే ఆ వ్యక్తి మంచి విలువ కలిగి ఉన్నాడని అంటాం.

## మాదిరి ప్రశ్నలు

**1. కిందివాటిలో ఉద్దేశానికి సంబంధించి సరైన ప్రవచనాలు?**

ఎ) నిర్దిష్టమైంది

బి) సాధించడానికి ఎక్కువ కాలం పడుతుంది

సి) అస్పష్టంగా ఉంటుంది

డి) పరిమిత అర్థం కలిగి ఉంటుంది

1) ఎ, డి 2) ఎ, బి 3) బి, సి 4) సి, డి

**2. ఉద్దేశానికి సంబంధించి కిందివాటిలో సరికానిది?**

1) విద్యార్థికి పరిసరాల పట్ల అవగాహన కల్పించడం

2) విద్యార్థి సంపూర్ణ మూర్తిమత్వాన్ని అభివృద్ధి చేయడం

www.sakshieducation.com

3) విద్యార్థిని మంచిపౌరునిగా తీర్చిదిద్దడం

4) విద్యార్థిని వృక్ష, జంతు కణాల మధ్య తేడాలను గుర్తించేలా చేయడం

**3. ఉద్దేశాలు ఎవరు నిర్దేశిస్తారు అని అడిగిన ప్రశ్నకు కిందివాటిలో సరైనవి?**

ఎ) రాజకీయవేత్తలు  బి) ఉపాధ్యాయుడు  సి) విద్యావేత్తలు  డి) ప్రధానోపాధ్యాయుడు

1) బి, డి  2) ఎ, సి  3) బి, సి  4) ఎ, డి

**4. ఉద్దేశం గురించి జాన్‌డ్యూయి తెలిపిన ప్రవచనం?**

1) ఉద్దేశం తరగతిలో ఉపాధ్యాయుడికి మార్గదర్శకత్వం చేసేది

2) ఉద్దేశం మన జయాపజయాన్ని మాపనం చేసే సాధనం

3) ఉద్దేశం అనేది అమూర్త గమ్యం

4) ఉద్దేశం, లక్ష్యం రెండూ ఒకటే

**5. కిందివాటిలో దేని ఆధారంగా బీఈడీ కోర్సులో ఏయే సబ్జెక్టులు ఉండాలో నిర్ణయిస్తారు?.**

1) లక్ష్యం  2) స్పష్టీకరణ  3) ఉద్దేశం  4) విలువ

**6. రాకేష్ జీవశాస్త్ర పట్టభద్రుడైన తర్వాత తేనె టీగల పెంపకం చేస్తూ జీవనం కొనసాగి స్తున్నాడు. అతనిలో పెంపొందించిన విలువ?**

1) నైతిక విలువ  2) ఉపయోగాత్మక విలువ

3) సాంస్కృతిక విలువ  4) వృత్తి పరమైన విలువ

**7. జీవశాస్త్ర అధ్యయనం తర్వాత విద్యార్థుల్లో పెంపొందించిన విలువలు వరుసగా**

ఎ) భరత్ తన శరీరాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటున్నాడు

బి) భారతి శాస్త్రవేత్తగా మారింది

సి) భగీరథ్ నిజాయితీగా వ్యవహరిస్తు న్నాడు

1) భరత్-నైతికవిలువ, భారతి-ఉపయో గాత్మక, భగీరథ్ - సాంస్కృతిక విలువ

2) భరత్-ఉపయోగాత్మక, భారతి-నైతిక, భగీరథ్- సృజనాత్మక

3) భరత్- సాంస్కృతిక, భారతి - సృజ నాత్మక, భగీరథ్- ఉపయోగాత్మక

4) భరత్-ఉపయోగాత్మక, భారతి - వృత్తిపరమైన, భగీరథ్-నైతిక

**8. కింది ఏ విద్యార్థిలో బౌద్ధిక విలువ ఏర్పడిందని తెలుపగలం?**

1) కొత్త ఆలోచనలను సంతరించుకోవడం

2) గోళ్లను కత్తిరించుకోవడం

3) జీర్ణవ్యవస్థలోని అవయవాలను జ్ఞప్తికి తెచ్చుకోవడం

4) ప్రకృతిని అభినందించడం

www.sakshieducation.com

9. విలువలను అమూర్త గమ్యాలు అంటారు ఎందుకు?
   1) అవి విద్యార్థిలో ఎప్పుడు ప్రవేశిస్తాయో చెప్పలేం
   2) వాటిని విద్యార్థి సాధించడం కష్టం
   3) విద్యార్థులు ప్రతి తరగతిలో సాధించేవి
   4) అవి విద్యకు సంబంధించినవి కాదు

10. ప్రయోగాలు చేయడం వల్ల విద్యార్థిలో నిజాయితీ, సత్యశీలత, నిష్పాక్షికత, ఓర్పు వంటి లక్షణాలు అభివృద్ధి చెందుతాయి. దీనికి సంబంధించిన విలువ?
   1) సృజనాత్మక విలువ 2) నైతిక విలువ 3) శాస్త్రీయ పద్ధతి 4) ఉపయోగాత్మక విలువ

11. పార్వతి విజ్ఞానశాస్త్ర అధ్యయనం చేసినప్పటికీ ఇంటి గడపకు తరచూ పసుపు పూస్తోంది. ఆమెలో ప్రతిబింబించిన విలువ?
   1) సృజనాత్మకత 2) నైతిక 3) సాంస్కృతిక 4) బౌద్ధిక

12. ఉపాధ్యాయుడు చెప్పిన విధంగా కాకుండా భిన్నంగా, కొత్తరకంగా ఆలోచించే విద్యా ర్థిలో పెంపొందించిన విలువ?
   1) సృజనాత్మక 2) బౌద్ధిక 3) నైతిక 4) ఉపయోగాత్మక

13. పవన్ వ్యవసాయ శాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సు చేస్తున్నాడు. సెలవు లకు ఇంటికి వచ్చిన అతను తన తండ్రి చేస్తున్న వ్యవసాయంలో సలహాలు ఇచ్చా డు. అతనిలో పెంపొందించిన విలువ?
   1) వృత్తిపరమైన 2) బౌద్ధిక 3) నైతిక 4) ఉపయోగాత్మక

## సమాధానాలు

1) 3 2) 4 3) 2 4) 2 5) 3 6) 4 7) 4 8) 3
9) 1 10) 2 11) 3 12) 1 13) 4.

## సహసంబంధం

1. జీవశాస్త్ర బోధనలో సహసంబంధాన్ని వినియోగించడంలో ఉన్న ప్రయోజనాల్లో లేనిది?
   1) అభ్యసన సులభతరం అవుతుంది
   2) విద్యార్థికి ఇతర శాస్త్రం పట్ల ఉన్న ఆసక్తి ద్వారా జీవశాస్త్రంపై అభిరుచి పెంచుకుంటాడు
   3) నేర్చుకున్న విషయం ఎక్కువ కాలం గుర్తుంటుంది
   4) సహసంబంధం అంటే ఏమిటో నేర్చుకుంటాడు

2. రెండు శాస్త్రాల మధ్య సహసంబంధం అంటే?
   1) రెండు శాస్త్రాలను క్షుణ్నంగా చదవడం
   2) ఒక శాస్త్ర విషయం మరో శాస్త్రాన్ని బో ధించడంలో ఉపయోగపడక పోవ డం
   3) రెండు శాస్త్ర విషయాల మధ్య తేడా లను బోధించడం

4) ఒక శాస్త్ర విషయం సారూప్యత ఉన్న మరో శాస్త్ర విషయం బోధించడంలో ఉపయోగపడటం

3. 'ద్రవాలు ఎక్కువ పీడనం నుంచి తక్కువ పీడనం వైపునకు ప్రవహిస్తాయి' అనే భౌతిక శాస్త్ర భావన జీవశాస్త్రంలో కింది ఏ పాఠ్యాంశ బోధనలో ఉపయో గపడుతుంది?

1) శ్వాస వ్యవస్థ 2) జీర్ణవ్యవస్థ 3) రక్తప్రసరణ వ్యవస్థ 4) నాడీ వ్యవస్థ

4. జీవశాస్త్ర సంబంధిత విటమిన్‌లు, పోషక పదార్థాలు బోధించే ఉపాధ్యాయుడు కింది ఏ శాస్త్ర పరిజ్ఞానాన్ని ఉపయోగించవచ్చు?

1) గణిత శాస్త్రం 2) రసాయన శాస్త్రం 3) భౌగోళిక శాస్త్రం 4) భౌతిక శాస్త్రం

5. కిందివారిలో ఏ ఉపాధ్యాయునికి జీవ – భౌతికశాస్త్రాల సహసంబంధాన్ని వినియో గించుకునే వీలుంటుంది?

1) జీర్ణక్రియ బోధించే ఉపాధ్యాయునికి

2) DNA నిర్మాణం బోధించే ఉపాధ్యాయునికి

3) అమీబాలో ద్రవాభిసరణక్రమత బోధించే ఉపాధ్యాయునికి

4) జన్యు ఉత్పరివర్తనలు బోధించే ఉపా ధ్యాయునికి

6. ఏ ఇద్దరు ఉపాధ్యాయులకు జీవ శాస్త్రం, గణిత శాస్త్రాల మధ్య సహసంబంధాన్ని ఉపయోగించే అవకాశం ఉంది?

ఎ) జీవుల మధ్య అన్యోన్యాశ్రయత బోధి స్తున్నవారు

బి) శ్వాసక్రియ విధానాన్ని బోధిస్తున్న వారు

సి) మెండల్ సూత్రాల్లో $F_1$, $F_2$ తరాల గురించి బోధిస్తున్నవారు

డి) జనాభా విద్యను బోధిస్తున్నవారు

1) ఎ, సి 2) బి, సి 3) సి, డి 4) ఎ, బి

## సమాధానాలు

1) 4 2) 4 3) 3 4) 2 5) 3 6) 3

## గతంలో అడిగిన ప్రశ్నలు

1. ప్రయోగాల పరిశీలనలు నిజాయతీతో నిర్వహించాలి అనే అంశాన్ని కలిగి ఉన్న విలువ? (డీఎస్సీ 2008)

1) క్రమశిక్షణ విలువ 2) సృజనాత్మక విలువ 3) నైతిక విలువ 4) బౌద్ధిక విలువ

2. మొక్కల్లో నీటి ప్రసరణ అనే పాఠ్యాం శంలో జీవశాస్త్రంతో సహసంబంధం ఉన్నది/ ఉన్నవి? (డీఎస్సీ 2006)

1) భూగోళ శాస్త్రం 2) శరీరధర్మ శాస్త్రం, భౌతిక శాస్త్రం

3) భూగోళ శాస్త్రం, రసాయన శాస్త్రం 4) రసాయన శాస్త్రం

3. జీవశాస్త్ర బోధన ఉద్దేశం కానిది? (డీఎస్సీ 2006)

1) వివిధ శాస్త్రాల మధ్య సంబంధం, పరస్పరాధారం గురించిన పరి జ్ఞానం

2) విలువలను బోధన గమ్యాలుగా గుర్తింపజేయడం

3) జీవశాస్త్రం పట్ల సరైన దృక్పథాన్ని పెంచడం

4) జీవశాస్త్ర ప్రాముఖ్యాన్ని మరింత కచ్చితంగా స్వభావానికి అనుగుణంగా గుర్తించడం

**4. వింధ్య జీవశాస్త్ర అధ్యయనం చేసి ఎలాంటి వత్తిడులకు లోనుకాకుండా, నిష్పాక్షికంగా నిర్ణయాలను తీసుకోగలిగే సామర్థ్యాన్ని సంతరించుకుంది. ఆమెలో పెంపొందిన విలువ?** (డీఎస్సీ 2006)

1) నైతిక విలువ 2) బౌద్ధిక విలువ 3) క్రమశిక్షణ విలువ 4) శాస్త్రీయ విలువ

**5. రిచర్డ్ వైట్ షీల్డ్ ప్రకారం ఉదేశాలు, లక్ష్యాలకు మధ్య సంబంధం?** (డీఎస్సీ 2004)

1) ఉద్దేశాలు, లక్ష్యాలు రెండూ ఒకటే 2) లక్ష్యాల నుంచి ఉద్దేశాలు ఉద్భవిస్తాయి

3) ఒక గొలుసు రూపంలో ఉంటుంది 4) వేటికవే ప్రత్యేకతలు కలిగి ఉన్నాయి

**6. జీవశాస్త్ర ఉపాధ్యాయునికి 'శ్వాసక్రియ'ను బోధించడంలో ఏ సబ్జెక్టుల పరిజ్ఞానం దోహపడుతుంది?** (డీఎస్సీ 2012)

1) భౌతికశాస్త్రం 2) రసాయన శాస్త్రం

3) రసాయన, భౌతిక, గణిత శాస్త్రాలు 4) రసాయన శాస్త్రం, భౌతిక శాస్త్రం

## సమాధానాలు

1) 3 2) 2 3) 1 4) 1 5) 3 6) 3

www.sakshieducation.com